## ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

నల్లగొండ, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. శుక్ర వారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి నోడల్ అధికారుల వారీగా ఎన్నికల ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల పోలింగ్ రోజున కంట్రోల్ రూం ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్, కమ్యూనికేషన్ ప్లాన్, మీడియా మానిటరింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ ముందు రోజు నవంబర్ 29న, పోలింగ్ రోజు నవంబర్ 30న రాత్రి తీసుకు వెళ్లడానికి నియోజకవర్గ వారీగా ఈ నెల 26లోగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి టిఫిన్, భోజన ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు విద్యుత్, టాయి లెట్లు, ఫ్యాన్లు, పూర్తి, రిపేరులు ఉంటే చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు. ఈ సమావేశం లో వివిధ శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు

### ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి

నల్లగొండ, నవంబర్ 24: ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసీఎంసీ కమిటీ క్రమం తప్పకుండా ప్రతి రోజు పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ దిశానిర్దేశం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ పనితీరుపై కూలంకషంగా చర్చించి ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన దరఖాస్తులు, వాటిని పరిశీలించిన విధానం, జారీ చేసిన అనుమతులు, పెయిడ్ న్యూస్ పరిశీలన తదితర అంశాలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జి.యం.కోటేశ్వర రావు, కమిటీ సభ్యులు గణపతి, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# తుస్సుమన్న కాంగ్రెస్

- ఉమ్మడి జిల్లా పరిధిలో మూడు చోట్ల జనం లేక వెలవెల
- వచ్చామా... వెళ్లామా అన్నట్లుగా వెనుదిరిగిన జనం
- సభల పేరుతో పంతం నెగ్గించుకున్న రేవంత్‌రెడ్డి
- సీనియర్లకు ఇష్టం లేకున్నా నల్లగొండలో పర్యటన

నల్లగొండ ప్రతినిధి, నవంబర్24(నమస్తే తెలంగాణ). ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శుక్రవారం నల్ల గొండ జిల్లా నకిరేకల్, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోజరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభల్లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే వాస్తవంగా రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో ఉమ్మడి జిల్లా పరిధిలోని సభల్లో పాల్గొనాల్సి ఉంది. వాతావరణం అనుకూలించ చకపోవడంతో హెలికాప్టర్‌లో రావడం సాధ్యం కాలేదు. హెలి కాప్టర్‌లో పర్యటనకు అనుకూలంగా లేక పోయినా జిల్లా సీనియర్లను కాదని నల్లగొండలో అడుగుపెట్టాలన్న ఛాలెంజ్‌తో రోడ్డు మార్గంలో బయల్దేరి వచ్చారు. అన్ని చోట్ల కూడా రేవంత్‌రెడ్డి పర్యటన ఐదు నుంచి ఆరు గంటల ఆలస్యంగా కొనసాగింది. దాంతో ఆయన ప్రసంగించే సమయానికి అన్ని చోట్ల మెజార్టీగా ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. నకిరేకల్‌లోని ఇండోర్ స్టేడియంలో మధ్యాహ్నం 12 గంటలకు జరగాల్సిన సభ కోసం వచ్చిన జనం రెండు గంటల వరకు కూడా రేవంత్‌రెడ్డి అడ్రస్ లేకపోవడంతో తిరుగు ముఖం పట్టారు. వచ్చిన వాహనాలన్నీ తిరిగి ఊర్ల బాట పట్టాయి. తర్వాత సాయంత్రం 4 గంటలకు వస్తాడని చెప్పి జనాన్ని పోకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే విసిగిపోయిన జనం తమను తీసుకు వచ్చిన వాహనాల్లో ఇంటిబాట పట్టారు. తీరా సాయంత్రం 4.47గంటలకు రేవంత్‌రెడ్డి సభా ప్రాంగణానికి చేరుకునే సరికి మెజార్టీ భాగం వెళ్లిపోయారు. తర్వాత తుంగతుర్తి నియోజకవర్గ సభ తిరుమలగిరిలో మధ్యాహ్నం ఒంటి గంటకు జరగాల్సి ఉంది. ఈ సభకు రేవంత్‌రెడ్డి సాయంత్రం ఆరు గంటలకు చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు సభ కోసం వచ్చిన జనం అంతసేపు వేచి చూడలేక వెళ్లిపోయారు. దాంతో రేవంత్‌రెడ్డి వచ్చే సమయానికి సభలో పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానికులే సభలో కనిపించారు. ఆలేరు నియోజకవర్గ సభ మధ్యాహ్నం 2 గంటలకు అని చెప్పి సాయంత్రం ఏడు గంటల వరకు రేవంత్‌రెడ్డి అడ్రస్ లేరు. దాంతో జనం ఐదు గంటల వరకే మెజార్టీ భాగం వెళ్లిపోయారు. అయినా సరే సాయంత్రం 7.56 గంటలకు రేవంత్‌రెడ్డి ఆలేరుకు చేరుకున్నారు. దాంతో ఇక్కడ ఖాళీ కుర్చీలతోనే రేవంత్‌రెడ్డి తన ఉపన్యాసం కొనసాగించాల్సి వచ్చింది. ఇక అన్ని చోట్ల సభలకు వచ్చిన జనం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ కనిపించారు. డబ్బులు ఇస్తామని సభలకు తీసుకొచ్చి... నాలుగైదు గంటల పాటు ఎదురుచూసేలా చేశారని తిట్టుకున్నారు. సభ ఎప్పుడో అని చెప్పి ఐదారు గంటల ఆలస్యంగా రావడం ఏంటీ... రేవంత్‌రెడ్డి తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు ఇస్తున్నామని చెప్పి రేవంత్‌రెడ్డి వచ్చే వరకు అక్కడే ఉండాలని బలవంతం చేయడమేంటని అన్ని చోట్ల కామన్ చర్చ వినవచ్చింది. జనం ఓపికను పరీక్షించేలా సాగిన రేవంత్‌రెడ్డి పర్యటన అభ్యర్థులకు ఎంత మంచి చేస్తుందో లేదో కాని... ప్రజల్లో మాత్రం లేని వ్యతిరేకతను తెచ్చిపెట్టుకున్నట్లైందన్న చర్చ ఆ పార్టీ వర్గాల్లో సాగుతుండడం విశేషం.

### నకిరేకల్ కాంగ్రెస్ ప్రజా ఆశీర్వాద సభ అట్టర్‌ప్లాప్

నకిరేకల్ : నకిరేకల్ మినీస్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా భరోసా సభ అట్టర్ ప్లాప్ అయింది. సభకు విచ్చేసిన ప్రజలు వచ్చినట్లుగానే వెళ్లిపోతున్న జనాన్ని ఆపేందుకు కాంగ్రెస్ నాయకులు నానా తంటాలు పడాల్సివచ్చింది. కుర్చీల్లో కూర్చోవాలని పదే పదే మైకులో చెప్పినా ప్రజలు వినకుండా వెళ్లిపోయారు. దాదాపు ఉదయం 10 నుంచి 12 గంటల ప్రాంతంలో సభాస్థలికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు 2.00లకే వెనుదిరిగి ఇంటిబాట పట్టడం పార్టీ శ్రేణుల్లో కలవరం మొదలైంది. రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2.00 గంటలకు సభకు హాజరుకావాల్సి ఉండగా వాతావరణ పరిస్థితుల వల్ల హెలికాప్టర్ అంతరాయం ఏర్పడింది. దాంతో 2.00 గంటలకు వరకు ఓపిక పట్టిన కాంగ్రెస్ శ్రేణులు ఇంటి బాట పట్టారు. రెండో షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్ నుంచి 4.00 గంటలకు నకిరేకల్ చేరుకోవాల్సి ఉంది. కాగా 4.47 నిమిషాలకు ఆయన సభాస్థలికి చేరుకున్నారు. 4.54కు ప్రసంగం మొదలుపెట్టిన రేవంత్‌రెడ్డి జనాలు వెళ్లడం చూసి 5.11 నిమిషాలకు ప్రసంగం ముగించారు. ముఖ్యనేతలు వచ్చే సమయానికి సభా ప్రాంగణం వెలవెలబోతూ కనిపించింది. ప్రసంగించే సమయానికి 7 నుంచి 8 వేల మంది లేక పోవడం గమనార్హం. అంతకుముందు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తుండగానే రేవంత్‌రెడ్డి సభకు రాడు అనే ఆలోచనతో కాంగ్రెస్ శ్రేణులు వందల సంఖ్యలో వెళ్లిపోయారు. నకిరేకల్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని చెప్పేందుకు ఈ సభే సంకేతమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఓటు వేసిన వృద్ధులు, దివ్యాంగులు

నాగారం, నవంబర్ 24 : వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు వేసేలా ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకునేందుకు నాగారం మండలంలో 55 మంది దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం దివ్యాంగులు 9 మంది, వృద్ధులు 41 మంది ఇంటి వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు మండల పోలింగ్ అధికారి జలంధర్ తెలిపారు. ఓటు వేసే విధానాన్ని పూర్తిగా వీడియో రికార్డింగ్ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో నరసింహారావు, శేఖర్, పోలింగ్ ఏజెంట్లు పొదిల రమేశ్, చిల్లర చంద్రమౌళి, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.



వర్ధమానుకోటలో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధ దంపతులు



వర్ధమానుకోటలో దివ్యాంగుడు సోమన్న


ਪੰਜਾਬ ਨੈਸ਼ਨਲ ਬੈਂਕ
పంజాబ్ నేషనల్ బ్యాంక్
Oriental United

జోనల్ SASTRA : 6-3-865, మైహోమ్ జూపల్లి, గ్రీన్ ల్యాండ్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016. ఫోన్ నం. 040-29998839, e మెయిల్ : zs8347@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం ప్రకటన**

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేసిన, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక / భౌతిక/ లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకున్న, దిగువ తెలిపిన స్థిరాస్తి సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్/ బ్యాంక్‌కు బకాయివున్న మొత్తాలను రాబట్టుకొనుటకు ఇందులో దిగువ వివరించిన పట్టికలో తెలిపిన తేదీన **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ''** పద్ధతిన విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానాను సంబంధిత ఆస్తులకు ఎదురుగా దిగువ పట్టికలో తెలుపబడినవి.

**సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్**

| లాట్ నం. | శాఖ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా | తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరణ/ యజమాని పేరు (ఆస్తి/ఆస్తుల తనఖాదారులు) | A) SARFESI చట్టం 2002లో సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది. B) 30-09-2023 నాటికి బకాయి మొత్తం. C) SARFESI చట్టం 2002లో సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత తేది. D) స్వాధీనత స్వభావం లాంఛనప్రాయ /భౌతిక/నిర్మాణాత్మక | A) రిజర్వు ధర B) బయానా (బయానా డిపాజిట్‌కు ఆఖరి తేది) C) బిడ్ పెంపుదల మొత్తం | ఇ-వేలం తేది/ సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్లకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| | బంజారాహిల్స్ బ్రాంచ్ e-OBC (526410) | మహమ్మద్ అబ్దుల్ ఖలక్ పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, నల్గొండ టౌన్ & మండలం, ఓల్డ్ JBS స్కూల్, పోలీస్ స్టేషన్ నుండి మునుగోడు రోడ్, బషీర్‌బాగ్, మల్‌బౌలి వద్ద వరుసగా గల ఆస్తులు నం.1 నుండి 5 లపై నిర్మించిన స్టార్ ఫంక్షన్‌హాల్ ప్రైమిసెస్ మునిసిపల్ డోర్ నం. 1-4-3 (పాత ఇం.నం. 1-4-1/A, 1-4-1, 1-4-2 (పాత ఇం.నం.1-4-1/4), 1-3-66 (పాత ఇం.నం. 1-32-42/A), 1-3-66 (పోర్షన్) (పాత ఇం.నం. 1-3-42/A). | A. 16-04-2021 B. 30.09.2023 నాటికి రూ. 15,63,91,024.75 (పదిహేను కోట్ల అరవై మూడు లక్షల తొంభై ఒక్క వేల ఇరవై నాలుగు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) + దానిపై భవిష్యత్ వడ్డీ, చార్జీలు C. 13-09-2021 లాంఛనప్రాయం D. 20.10.2023 భౌతిక స్వాధీనత | A. రూ. 4,76,00,000/- B. రూ. 47,60,000/- (12.12.2023) C. రూ. 5,00,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును CERSAI ID: 200018297410 E-Bikrey Property ID: PUNB05264105 | 13.12.2023 ఉ. 11.00 గం. నుండి సా 4.00 గం. | అధీకృత అధికారి ఉత్తమ పరిజ్ఞానం మేరకు అటువంటి సమాచారం కలిగి వుండలేదు. అయితే, బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపు కోగలరని సూచించడమైనది. |
| 1. | M/s తుస్కర్ ఫార్మా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 1వ అంతస్తు, 8-2-351/W/3/B, బంజారాహిల్స్, రోడ్ నం.3, హైదరాబాద్-500034, తెలంగాణ (రుణగ్రహీత) | 1. డాక్యుమెంట్ నం.8448/2010, తేది: 20-08-2010 ప్రకారం డీడ్ ఆఫ్ రెక్టిఫికేషన్ ద్వారా రెక్టిఫై చేసిన డాక్యుమెంట్ నం. 1427/2010, తేది: 01-02-2010 ప్రకారం సేల్ డీడ్, మహమ్మద్ అబ్దుల్ ఖలక్‌కు చెంది ఉండి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండలో, నల్గొండ టౌన్ మునిసిపాలిటీ స్థానిక పరిధిలో, నల్గొండ టౌన్ మరియు జిల్లా, మునుగోడు రోడ్ సమీపాన గల 200 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్ల విస్తీర్ణం మునిసిపల్ డోర్ నం. 1-4-3 (పాత ఇం.నం. 1-4-1/A) కలిగిన వాణిజ్య ఖాళీ ప్లాట్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** మునుగోడు రోడ్, **దక్షిణం:** కామన్ శేరి, **తూర్పు:** మహమ్మద్ అబ్దుల్ ఖలక్ ఇల్లు, **పడమర:** K.సత్తయ్య యొక్క ప్లాట్ భాగం. | | | | |
| | | 2. డాక్యుమెంట్ నం.2970/2009, తేది: 23-04-2009 ప్రకారం సేల్ డీడ్ మహమ్మద్ అబ్దుల్ ఖలక్‌కు చెంది ఉండి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండలో, నల్గొండ టౌన్ మునిసిపాలిటీ స్థానిక పరిధిలో, నల్గొండ టౌన్ మరియు జిల్లా, పోలీస్ స్టేషన్ నుండి మునుగోడ్ రోడ్ (JBS ప్రక్కన), శేర్ బంగళా వద్దగల 1408.00 చ.గజాలు లేదా 1172.22 చ.మీటర్ల విస్తీర్ణం, మునిసిపల్ డోర్ నం. 1-4-1 కలిగిన నివాస ఖాళీ ఇంటి ప్లాట్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్ మరియు దాచేపల్లి శ్రీలక్ష్మి ఇల్లు, **దక్షిణం:** లేన్, **తూర్పు:** 15' వెడల్పు రోడ్, **పడమర:** యాదయ్య ఇల్లు. | | | | |
| 2. | మహమ్మద్ అబ్దుల్ ఖలక్, ఇం.నం. 5-3-71, ఉస్మాన్‌పురా, తులసినగర్, నల్గొండ- 508001, తెలంగాణ (హామీదారు) | 3. డాక్యుమెంట్ నం.8636/2010, తేది: 24-08-2010 ప్రకారం డీడ్ ఆఫ్ రెక్టిఫికేషన్ ద్వారా రెక్టిఫై చేసిన డాక్యుమెంట్ నం.2978/2009, తేది: 23-04-2009 ప్రకారం సేల్ డీడ్ మహమ్మద్ అబ్దుల్ ఖలక్‌కు చెంది ఉండి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండలో, నల్గొండ టౌన్ మునిసిపాలిటీ స్థానిక పరిధిలో, నల్గొండ టౌన్ మరియు జిల్లా, పోలీస్ స్టేషన్ నుండి మునుగోడ్ రోడ్ (JBS ప్రక్కన), శేర్ బంగళా వద్దగల 153.05 చ.గజాలు లేదా 127.92 చ.మీటర్ల విస్తీర్ణం, మునిసిపల్ డోర్ నం. 1-4-2 (పాత ఇం.నం. 1-4-1/4) కలిగిన వాణిజ్య ఖాళీ ప్లాట్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** 40' వెడల్పు రోడ్, **దక్షిణం:** JBS స్కూల్, **తూర్పు:** 20' వెడల్పు రోడ్, **పడమర:** JBS స్కూల్. | | | | |
| | | 4. డాక్యుమెంట్ నం.7786/2010, తేది: 08-06-2010 ప్రకారం సేల్ డీడ్ మహమ్మద్ అబ్దుల్ ఖలక్‌కు చెంది ఉండి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండలో, నల్గొండ టౌన్ మునిసిపాలిటీ స్థానిక పరిధిలో, నల్గొండ టౌన్ మరియు జిల్లా (JBS స్కూల్), గడి మసీదు వద్దగల 229.38 చ.గజాలు లేదా 191.78 చ.మీటర్ల విస్తీర్ణం, మునిసిపల్ డోర్ నం. 1-3-66 (పాత ఇం.నం. 1-32-42/A) కలిగిన నివాస ఇల్లు మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** అమ్మకందారు (D.శ్రీనివాస్) ఇంటి యొక్క మిగిలిన పోర్షన్, **దక్షిణం:** మహమ్మద్ జఫరుల్లా ఖాన్ ఇల్లు, **తూర్పు:** లేన్ (గల్లీ), **పడమర:** 20' వెడల్పు రోడ్. | | | | |
| | | 5. డాక్యుమెంట్ నం.13803/2012, తేది: 10-09-2012 ప్రకారం సేల్ డీడ్ మహమ్మద్ అబ్దుల్ ఖలక్‌కు చెంది ఉండి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండలో, నల్గొండ టౌన్ మునిసిపాలిటీ స్థానిక పరిధిలో, నల్గొండ టౌన్ మండలం మరియు నల్గొండ జిల్లా (JBS స్కూల్), గడి మసీదు వద్దగల వార్డ్ నం.1, బ్లాక్ నం.3, 290.12 చ.గజాలు లేదా 242.56 చ.మీటర్ల విస్తీర్ణం, ప్రస్తుతం ఖాళీ ప్లాట్ రూపంలో ఉన్న మునిసిపల్ డోర్ నం. 1-3-66 (పోర్షన్) (పాత ఇం.నం. 1-3-42/A) కలిగిన కూలిపోయిన ఇల్లు మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** లేన్ (గల్లీ), **దక్షిణం:** మహమ్మద్ అబ్దుల్ ఖలక్ యొక్క ఇంటి నం. 1-3-66 (పాత ఇం.నం. 1-3-42/A) యొక్క పోర్షన్, **తూర్పు:** లేన్ (గల్లీ), **పడమర:** 20' వెడల్పు రోడ్. | | | | |
| | | **(పైన క్ర.సం. 1 నుండి 5 వరకు గల అన్ని ఆస్తులు స్టార్ ఫంక్షన్ హాల్ పేరుతో ఒకే చోట ఉన్నాయి)** | | | | |

**నియమ నిబంధనలు:** అమ్మకం సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, **2002**లోని నిర్దేశిత నియమ నిబంధనలకు మరియు దిగువ ఇచ్చిన తదుపరి నిబంధనలకు లోబడి ఉంటుంది. **1.** ఆస్తులు **''ఎక్కడ ఎలా వున్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే పద్ధతిన** విక్రయించబడతాయి. **2.** పైన ఇందులో షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన సెక్యూర్డ్ అసెట్ల వివరాలు అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుడు నివేదిక లేదా వదిలివేయడానికి సంబంధించి జవాబుదారికారు. అమ్మకం **13-12-2023**న ఉ. 11.00 గం. నుండి సా. 4.00 గం.వరకు వెబ్‌సైట్ **https://www.mstcecommerce.com** వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును. **3.** అమ్మకం సవివర నియమ నిబంధనలకు **www.ibapi.in, www.pnbindia.in, www.mstcecommerce.com** లను చూడండి.

**తేది:** 24.11.2023, **ప్రదేశం:** హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్


## 26 నుంచి డిసెంబర్ 4 వరకు సూర్యాపేట మార్కెట్‌కు సెలవులు

బొడ్రాయిబజార్, నవంబర్ 24 : సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి డిసెంబర్ 4 వరకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండీ. ఫసియుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న ఆదివారం, 27న కార్తీకపౌర్ణమి, 28, 29, 30, డిసెంబర్ 1, 2 శాసనసభ ఎన్నికల సందర్భంగా, 3న ఆదివారం, 4న ఎన్నికల సందర్భంగా సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. తిరిగి డిసెంబర్ 5న మార్కెట్‌యార్డులో క్రయ విక్రయాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.రైతులు గమనించి తమ ఉత్పత్తులను పైన తెలిపిన తేదీల్లో మార్కెట్‌యార్డుకు సరుకులు తీసుకురావొద్దని సూచించారు.

## పోలింగ్ బూత్ పరిశీలన

మద్దిరాల, నవంబర్ 24 : మండల కేంద్రంలోని 201, 202 పోలింగ్ బూత్‌లను కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ బూత్‌లో సౌకర్యాలు కల్పనపై ఆరా తీశారు. కరెంట్, ఫ్యాన్లు, రూములకు డోర్లను పరిశీలించారు. పోలింగ్ రోజు తాగునీరు, నీడ సదుపాయానికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎక్కడైనా సౌకర్యాలు పూర్తి కాకపోతే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, కార్యదర్శి శ్రీనివాస్, హెచ్ఎం ధరావత్ వెంకన్న పాల్గొన్నారు.